863) శంకరాభరణం

ప॥ ఎంత నేరుచుకొన్నది యీచిన్నది | చెంతనుండే నిన్ను నిట్టె చేకొన్నది ॥

చ॥ చిగురుపెదవి మీది చిన్నలూ | సగముమాటలతోడి సన్నలూ |
నగియేటి సెలవుల నయములూ | బిగిసేటి కాగిటి ప్రియములు ॥

చ॥ తనివోక చెలులతో తలపోతలూ | ననుపు లేపొద్దు మానని చేతలు |
పనివడి నీమీది పాటలూ | మొనసి యెప్పుడు నీతో మొగమోటలు ॥

చ॥ వద్దనుండి పైజల్లీ వలపులు | అద్దుకొనీ రతిలోని యలపులు |
వొద్దికై శ్రీవేంకటేశ వొనగూడితి వీకెను | కొద్దిమీరె బింకముల కూడిన పొంకములు ॥